W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

15-5-2025



04

## రాష్ట్రాన్ని దోచుకున్నారు

కేసీఆర్ కుటుంబం పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకతిన్నదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆరోపించారు. బుధవారం కారేపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్టులో ఎంపికైన కొత్తతండా గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను ఎమ్మెల్యే పంపిణి చేశారు.



02

## ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలు

- ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు వెల్లడిస్తాం
- ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ 10 సంవత్సరాలు మోసం చేశారు
- ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

“

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు కలిగిన విశ్వాసం తరచూ ప్రభుత్వ వైద్యుల తీరుతోనే పరీక్షకు లోనవుతోంది. ‘ఉద్యోగం ఉందికదా.. జీతం వచ్చేస్తుందికదా.. రోగుల సంగతి మనకేం పని?’ అనే ధోరణితో కొంతమంది వైద్యులు వ్యవహరిస్తున్న తీరు, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వైద్యం పట్ల ఉన్న గౌరవాన్ని తుడిచిపెట్టేస్తోంది. ముఖ్యంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నమోదవుతున్న వైద్యుల నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాలకు పటాపంచలు చేస్తోంది.

# గంటకు మించి ఉండట్లే

05

### ఖమ్మం జిజిహెచ్ డాక్టర్ల తీరుపై జనం గుస్సా

- సీసీ కెమెరాలో రికార్డు అయిందా.. హాజరుపడిందా.. ఇక అంతే
- గంట తర్వాత జంప్.. వైద్యుల తీరుతో రోగుల బేజారు
- సర్కారు ఆస్పత్రులపై సడలుతున్న నమ్మకం
- ముగ్గురు మంత్రుల జిల్లాలో మూలుగుతున్న వైద్య శాఖ



ఖమ్మం, మహా

### బయట ఆసుపత్రుల వ్యాపారం

జీజీహెచ్‌లో సేవలందిస్తున్న డాక్టర్లలో చాలామందికి ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ క్లినికులు లేదా ఆసుపత్రులు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో గంటసేపు పని చేసి, మిగిలిన సమయం అంతా ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళుతున్నారు. దీంతో జనరల్ మెడిసిన్, సర్జరీ, కార్డియాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ విభాగాల్లో వైద్యుల లభ్యత అంతంత మాత్రంగానే ఉంది.



04

## ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు

సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



# ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలు

## ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు త్వరలో వెల్లడిస్తాం

- ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ 10 సంవత్సరాలు మోసం చేశారు
- ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఎర్రుపాలెం - మహా:** రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు. ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని, ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు. అదేవిధంగా అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు.

### 10 లక్షల మందికి వైద్యం

రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు. వీటితో పాటు గా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు. 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. అంతే కాకుండా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు.

### 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని, జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.





## నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**పెనుబల్లి, మహా:** పెనుబల్లి మండలం, కొత్త కారాయిగూడెం గ్రామ వాస్తవ్యులు నరుకుళ్ళ సత్యనారాయణ గారి కుమారుడు శ్రీనాథ్ వివాహం వర్షిత తో ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నామ వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం చింతనపు సత్యం గారి కోడలు ప్రమీల ఇటీవల మరణించారు ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, బిఆర్ఎస్ వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, కారాయిగూడెం సొసైటీ చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్, కొప్పుల గోవిందరావు, షేక్ గౌస్, బెల్లంకొండ చలపతిరావు, షేక్ సుభాన్, చీకటి మోహన్ రావు, దొడ్డపనేని రవి, లగడపాటి శ్రీనివాసరావు, రాచబంటి నరసింహారావు, చింతనిప్పు శ్రీనివాసరావు, చింతనిప్పు రవికుమార్, తన్నీరు కృష్ణ, దొడ్డపునేని ప్రసాద్, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, పాల్వంచ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల కుంట పూడిక తీసి సాగునీరు అందించాలి

**మణుగూరు,మహా:** మండలంలోని పగిడేరు గ్రామ పంచాయతీలోని వేల్పుల కుంట పూడిక తీసి సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు తరపున బుధవారం సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి పి.కె.ఓ.సి.2 ప్రాజెక్ట్ అధికారి తాల్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. వేల్పులకుంట చెరువు ద్వారా సుమారు 50 ఎకరాల భూమికి ఆయకట్టు ఉందన్నారు.చెరువులో పూడిక పేరుక పోవడంతో నీరు బయటకు రావడం లేదన్నారు. వర్షం కాలం లో వరి సాగు చేశామని, నీరు అందక పోవడంతో పొలాలు ఎండిపో యాయని చెప్పారు. పనులు చేపట్టక పోతే వచ్చే సంవత్సరం కూడా పంట నష్టపోతామని, వేల్పుల కుంట పూడిక తీసి గొర్రెపెట వాగు ద్వారా వచ్చే వర్షాకాలంలో నీటిని చెరువుల్లోకి మళ్లించి నీరందేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో ఆయకట్టు అభివృద్ధి చెంది రైతులకు జీవనోపాధి లభిస్తుందని రైతులు విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తికి స్పందించిన ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి రైతుల సింగరేణి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ నిచ్చారు.





# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులపై కమిషనర్ సమీక్ష

**ఖమ్మం, మే 14:మహా:** వర్షాకాలం తలుపు తట్టే సమయంలో, నగరంలోని మౌలిక వసతుల బలోపేతం పై ఖమ్మం నగర పాలక సంస్థ దృష్టి కేంద్రీకరించింది. వర్షపు నీటి నిల్వలు, రహదారులపై కరదూపుమారిన పరిస్థితుల నివారణకు కీలకమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ పనులపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా రంగంలోకి దిగారు. బుధవారం కమిషనర్ పలు వార్డుల్లో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం మొదలయ్యేలోపే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, అన్ని పనులు నిర్దిష్ట ప్రమాణాలతో, గుణాత్మకంగా సాగాల్సిన అవసరముందని తెలిపారు. చెత్త నిల్వలు, కాలువల్లో నీటి నిలిచిపోవడం వంటి సమస్యల పరిష్కారానికి ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ మద్దతుగా నిలుస్తుందన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు. చెత్త నిర్వహణ, నికర నీటి పారుదల వ్యవస్థ సమగ్రంగా పని చేయాలంటే, నిర్మాణ పనుల్లో పారదర్శకత, నాణ్యత ప్రామాణికాల పాటన తప్పనిసరి అని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ, అవసరమైతే మానిటరింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న సూచనలూ కమిషనర్ ఇచ్చారు. ఖమ్మం నగరాన్ని ఓ శుభ్రమైన, ఆధునిక మౌలిక వసతులతో నిండిన స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పాలకులు చర్యలు చేపడుతున్నారు.

## విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 14 (మహా):** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఎ క్లబ్లో ఉదయం నుండి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరు హాజరవుతున్న ఉద్యోగులకు విధులకు హాజరవ్వాలని కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం షాలెంరాజు మాట్లాడుతూ , విధులకు గైర్హాజరు అవుతూ ఈ సంవత్సరం 2025 లో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడానికి ఈ కౌన్సిలింగ్ కు పిలవడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కు 295 ఉద్యోగులను పిలవడం జరిగిందని, వారిలో కౌన్సిలింగ్ కు 140 మంది ఉద్యోగులు హాజరైనారని, హాజరైన ప్రతి ఉద్యోగి గైర్హాజరుకు గల కారణాలను జిఎం అడిగి తెలుసుకున్నారు. అలాగే మెడికల్ కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగులను సంబంధిత అధికారులతో వారి ఆరోగ్య స్థితిగతులను మెడికల్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ చేయించాలని



సూచించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత అధికారులు, మెడికల్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గైర్హాజరుకు కారణాలు అడిగి తెలుసుకొని, గైర్హాజరు వలన వారికి, వారి కుటుంబాలకు, మరియు సంస్థకు కలిగే నష్టాలను వివరించి రోజువారీగా విధులకు హాజరవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, కే.దేవదాస్, డి. విజయ సందీప్, జి.సంఘమిత్ర, షకీల్ పాల్గొన్నారు.



# ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు

## అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలి

### ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఎర్రుపాలెం, మహా:** సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, అడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వరి కుటుంబ సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని, మామిడి తోరణాలతో ఇంటిని ఆందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వరి–లక్ష్మినారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్, పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని, పూలతో ముస్తాబుచేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నిపాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు. మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు. ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు. ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని, మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనిచ్చి, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో నిండి ఉంటుందని, మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో ఉంటారని, వారిని ఎదగనిచ్చి, సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు. ఆమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆర్యోగ శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**దమ్మపేట ,మే 14 మహా:** పేకాట స్థావరాలపై మండలం లో బుధవారం టాస్క్ ఫోర్సు పోలీసులు , స్థానిక పోలీసుల సహకారంతో దాడులు చేశారు. పోలీస్ యస్సై .సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాలరాజు గూడెం గ్రామ శివారులోని రైతు తోటలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై మెరుపు దాడులు చేశారు. మొత్తం ఏడుగురు వ్యక్తులు ఘటనా ప్రదేశంలో ఉన్నట్లు గుర్తించారు. కాగా ఒకరు పరారీలో ఉన్నారని ,ఆరుగురు ని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. వారి నుండి 17500 నగదు , ఐదు ద్విచక్ర వాహనాలు ,ఆరు మొబైల్ ఫోన్లు స్వాదీన పరుచుకున్నట్లు తెలిపారు. పట్టబడిన వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఐతే గత పది రోజులుగా కొత్తగూడెం టాస్క్ ఫోర్సు పోలీసులకు పట్వారిగూడెం కు చెందిన కొందరు వ్యక్తులు ఈ విషయమై సమాచారాన్ని అందించినట్లు తెలుస్తుంది. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తప్పవని , ఈ విషయంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సమాచారం అందించాలని ,వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ యస్సై తెలిపారు.

## రాష్ట్రాన్ని దోచుకున్నారు



**కారేపల్లి, మహా:** కేసీఆర్ కుటుంబం పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకతిన్నదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆరోపించారు. బుధవారం కారేపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్టులో ఎంపికైన కొత్తతండా గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 2014లో కేసీఆర్ రుణమాఫీ అంటూ నాల్గు దఫాలుగా చేశారని అ మాఫీ పైకం బ్యాంకుల్లో పెరిగిన వడ్డీలకే సరిపోయిందన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చి రుణమాఫీ చేయకుండానే దిగిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2లక్షల లోపు రుణమాఫీ చేపట్టిందని దానిలో భాగంగా 25లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. రూ.2లక్షలకు పైగా ఉన్న రైతుల రుణమాఫీ పై సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన చేస్తున్నారన్నారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని రూ.8లక్షల కోట్ల అప్పులపాలు జేశారన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను సైతం అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కేసీఆర్ ది అన్నారు. వైరా నియోజక వర్గంలో పోడు రైతులకు 5 వేల బోర్లు వేయించి, పోడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సింగరేణి మండలంలో పైలట్ విలేజ్ కొత్తతండాతో కలిపి 400 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, పైలట్ ప్రాజెక్టు క్రింద 13 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. మండలంలో రాజీవ్ యువ వికాస్ కింద నిరుద్యోగ యువత 3,670 మంది ధరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన అందరికి రాజీవ్ యువ వికాస్ కింద రుణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, డీటీ . ఏఓ బట్టు అశోక్‌కుమార్, హౌసింగ్ డీఈ సాయిరాంరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నరసింహారావు, ఎంపీఓ రవీంద్రప్రసాద్, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు




# గంటకు మించి ఉండట్లే

## ఖమ్మం జిజిహెచ్ డాక్టర్ల తీరుపై జనం గుస్సా

- సీసీ కెమెరాలో రికార్డు అయిందా.. హాజరుపడిందా.. ఇక అంతే
- గంట తర్వాత జంప్.. వైద్యుల తీరుతో రోగుల బేజారు
- సర్కారు ఆస్పత్రులపై సడలుతున్న నమ్మకం
- ముగ్గురు మంత్రుల జిల్లాలో మూలుగుతున్న వైద్య శాఖ


**ఖమ్మం, మహా:** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు కలిగిన విశ్వాసం తరచూ ప్రభుత్వ వైద్యుల తీరుతోనే పరీక్షకు లోనవుతోంది. 'ఉద్యోగం ఉందికదా.. జీతం వచ్చేస్తుందికదా.. రోగుల సంగతి మనకేం పని?' అనే ధోరణితో కొంతమంది వైద్యులు వ్యవహరిస్తున్న తీరు, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వైద్యం పట్ల ఉన్న గౌరవాన్ని తుడిచిపెట్టేస్తోంది. ముఖ్యంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నమోదవుతున్న వైద్యుల నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాలకు పటాపంచలు చేస్తోంది. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సమయంలో, కొందరు వైద్యులు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రిని ఒక్క గంట పని చేసే ప్రదర్శన రంగంగా మార్చుకోవడమే గాక, మిగతా సమయాన్ని తమ ప్రైవేట్ ఆసుపత్రులకే కేటాయిస్తున్నారు. ఈ ధోరణి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని ఛిద్రముచేస్తోంది. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) ం రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఎదురైన దెబ్బలాగే, ఈ ఆసుపత్రిలో కొంతమంది వైద్యుల ప్రవర్తన కనిపిస్తోంది. రోజూ ఉదయం 9:45 నుంచి 11:30 వరకు కేవలం గంటన్నర పాటు మాత్రమే ఓపి సేవలు అందించి, ఆపై ఆసుపత్రిని వదిలేసే వైద్యుల తీరు, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యను వ్యర్థం చేస్తోంది. "టైంకు రావడంలేదు... వచ్చినా గంటపాటు కూర్చొని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాక వెళ్లిపోతున్నారు" అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జనరల్ మెడిసిన్, సర్జరీ, ఆప్తమాలజీ, కార్డియాలజీ, పల్మనాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ విభాగాల్లో పని చేసే కొంతమంది వైద్యులు తమకు చెందిన ప్రైవేట్ ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వ ఆసుపత్రికి తక్కువ సమయం కేటాయిస్తూ, సీసీ కెమెరాల్లో హాజరు నమోదైపోయిందన్నంత పనైపోయినట్టు భావిస్తున్నారు. వైద్య విద్యార్థులు, మెడికల్ కాలేజీ నుంచి జీజీహెచ్‌కు వచ్చే ఎస్.ఆర్.లను ఉపయోగించుకుంటూ, ఈ వైద్యులు తమ గైరు హాజరును దాచేస్తున్నారు. అధికారులు వచ్చిన సమాచారం ముందే తెలిసేలా ఎస్.ఆర్.లకు 'అలర్ట్' ఇచ్చి వెళ్లిపోతున్న తంతు కొనసాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. ఇలా కేవలం ఓపి దర్శనానికి మాత్రమే వచ్చి, ఎటువంటి శస్త్రచికిత్సలు జరగకుండా వదిలేసే ధోరణి ప్రజలను ప్రైవేట్ ఆసుపత్రుల వైపు నెట్టేస్తోంది.

### బయట ఆసుపత్రుల వ్యాపారం

జీజీహెచ్‌లో సేవలందిస్తున్న డాక్టర్లలో చాలామందికి ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ క్లినికులు లేదా ఆసుపత్రులు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో గంటసేపు పని చేసి, మిగిలిన సమయం అంతా ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళుతున్నారు. దీంతో జనరల్ మెడిసిన్, సర్జరీ, కార్డియాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ విభాగాల్లో వైద్యుల లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వైద్యులు, లాభదారులకు సేవలు అందించడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వైద్యం అందించాల్సిన బాధ్యతను విస్మరించడం, విద్యార్థులే అయిన ఎస్ఆర్‌లపై భారం మోపడం అనైతికం కాదా?

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూతన వైద్యం మాయం

జీజీహెచ్‌లో ఇప్పటివరకు అరుదైన శస్త్ర చికిత్సలు జరిగిన దాఖలాలు లేవు. సాంకేతికంగా పూర్వాధునిక పద్ధతులకే పరిమితమవుతున్నారు. అత్యవసర విభాగాలు నిర్వాహనంలో ఘోరంగా వెనుకబడ్డాయి. కేవలం ఆర్థోపెడిక్ విభాగం మాత్రమే ఓ కొలిక్కి వచ్చినట్టు కనిపిస్తోంది. మిగతా విభాగాల వైద్యుల ప్యాషన్, పట్టుదల లేకపోవడంతో రోగులు ప్రభుత్వ వైద్యంపై ఆశలు విరమించుకుంటున్నారు. ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో, కొంత మంది వైద్యుల నిర్లక్ష్యం నష్టాన్ని పెంచుతోంది.



## రాయల విగ్రహానికి నివాళులు



**తల్లాడ, మే, 14( మహా):** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ భారీ జన సంద్రోహం మధ్య పర్యటించి ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, గంగాదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ రాయల వెంకట శేషగిరి రావు,విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం అందరికి తెలిసిందే. ఆ సమయంలో ఖమ్మం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ లోకసభ పక్ష నేత నామా నాగేశ్వరరావు డిల్లీ పర్యటనలో ఉండగా ఈ రోజు అనగా బుధవారం, మాజీ, ఎంపీ, నామా నాగేశ్వరరావు మిట్టపల్లి గ్రామంలో రాయల వెంకట శేషగిరి రావు, విగ్రహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు. అదేవిధంగా డీసీసీబీ, మరియు డీసీ,ఎం,ఎస్ ద్వార జిల్లాలో రైతులకు చేసిన సేవలు, ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు అభివృద్ధి మార్క్ ఎప్పటికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల వెంకట శేషగిరి రావు కుమారులు రఘునందన్, రేవంత్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, జోనల్ ఛైర్మెన్,వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ పార్టీ జోనల్ ఛైర్మెన్ లు కేతినేని చలపతి రావు, బద్దం కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ ముద్వా మురళీ, దీవేల వెంకటేశ్వరావు , బాణాల వెంకటేశ్వరావు, మోరంపూడి ప్రసాద్, మరియు గంగాదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పుడితే ఆ ఇంట్లో పండుగే

### పారేరులో మా ఇంటి మణిదీపంలో పాల్గొన్న డీఎం శ్రీలత



**కూసుమంచి, మే 14, మహా:** ఇంట్లో ఆడబిడ్డ జన్మించడం అంటే ఆ ఇంట్లో పండుగ జరిగినట్లేనని పాలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, సివిల్ సప్లే జిల్లా మేనేజర్ జి. శ్రీలత అన్నారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన పిట్టల రాధా, నవీన్ దంపతులకు ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఈమేరకు జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశానుసారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే 'మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమం పాలేరు గ్రామంలో నిర్వహించారు.. ఆడపిల్లకు జన్మనిచ్చిన పిట్టల రాధా, నవీన్ దంపతులను తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత, జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కల్యాణి,ఇందిరా, ఏఎన్ఎం సుహాసిని, ఆశా కార్యకర్త పుష్పాలత, అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతి , పంచాయతీ సెక్రెటరీ, గ్రామంలో ఉన్న పెద్దలు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 14 (మహా):** సేకరణలో ఎవరైనా వారి యొక్క విధులు పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ మరియు పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులు పై విచారణ జరిపి పాల్వంచ మండలం సోమల గూడెం మరియు చంద్రుగొండ మండలం తుంగారం (పిఎసిఎస్) ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.





# అభివృద్ధి పనుల్లో నాణ్యతలు పాటించండి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం, మహా:** అభివృద్ధి పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం ఎస్.సి. కాలనీలో సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 40 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో అభివృద్ధి పనులను క్రమపద్ధతిలో చేపట్టామని తెలిపారు. సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని, ప్రస్తుతం చేసే పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పాటిస్తేనే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని, ఆయిల్ పామ్ వంటి లాభ సాటి పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టిందని మంత్రి తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని, ఆదర్శ మండలంగా దీనిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల ప్రతీ ఇంటా మణిదీపం

### ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు



**నేలకొండపల్లి, మే 14 మహా:** ప్రతీ ఇంట్లో ఆడపిల్ల ఆ ఇంటి మణిదీపం అని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నేలకొండపల్లి లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు వెళ్లి చినారులను ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. సర్టిఫికెట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే...అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఆడ పిల్ల పుట్టటం ఓ వరం అన్నారు. ఆడ పిల్లల ను బ్రతకినిద్దామని.. తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలం లో ఐసీడీఎస్ ఏసీడీపీవో జె.రత్నకుమారి, ఎంపీడీఓ యం, యర్రయ్య, సూపర్వైజర్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆయా లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# 150 సెల్‌ఫోన్లు రికవరీ

**భద్రాద్రి కొత్తగూడెం, మే 14 (మహా):** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేయడం జరిగిందని తెలియజేసారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే ఆ మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము,ఎస్సై సురేష్ మరియు ఐటి సెల్ సభ్యులు నవీన్, నరేష్, మహేష్, నరేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# సృజనాత్మకతను వెలికితీయాలి

## ఖమ్మం డీఈవో సామినేని సత్యనారాయణ

**కూసుమంచి, మే 14, మహా:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని ప్రోత్సహించాలని ఖమ్మం డీఈవో సామినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు,ఎంఈవో రాయల వీరస్వామితో కలిసి పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను చూసి అభినందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. వేసవిలో పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి వివిధ అంశాలలో మెళకువలు నేర్చుకోవాలన్నారు. చదరంగం, క్యారమ్స్‌లాంటి ఇండోర్ గేమ్స్, యోగా, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్ బేసిక్స్, పిల్లల ఆసక్తికి అనుగుణంగా కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్, సాంస్కృతిక కార్యకలాపాల్లో తర్ఫీదు, సామాజిక సేవ తదితర అంశాల్లో శిక్షణనిస్తారన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జుబేదా, సీఆర్పీలు వడ్లముడి వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇంటర్ సప్లమెంటరీకు సర్వం సిద్ధం

**నేలకొండపల్లి, మే 14 మహా:** జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆకస్మికంగా సందర్శించారు. ఇంటర్ పరీక్షల పై ఆధ్యాపకులతో చర్చించారు. నూతనంగా విద్యార్థుల ప్రవేశాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లా లో ఈ నెల 22 నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 38 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారిలో 11,780 మంది ఇంటర్ మొదటి సంవత్సరం, 3,681 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 15,461 మంది పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహణ కు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 77.09 శాతం ప్రభుత్వ కాలేజీలలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది నూరు శాతం ఫలితాల సాధన కు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కాలేజీలలో ఫెయిలైన విద్యార్థుల కోసం పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆఫ్ లైన్ లేదా ఆన్లైన్ లో కూడ తరగతులు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీలలో చేరేందుకు వసతి గృహాలతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించేందుకు ఆధ్యాపకులు డోర్ టూ డోర్ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీ కూలి మృతి

**నేలకొండపల్లి, మే 14 మహా:** ముదురుతున్న ఎండ తీవ్రత ఉపాధి కూలీల పై పడుతుంది...పని కి వెళ్లి అస్వస్థతకు గురై... మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఎస్.దానయ్య (55) అనే ఉపాధి కూలీ రోజు మాదిరిగానే గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లాడు.. అక్కడ ఎండ తీవ్రత వలన అస్వస్థతకు గురైయ్యాడు. పని అనంతరం ఇంటికి వచ్చి...వారి బంధువులతో మాట్లాడుతూనే కుప్పకూలి పడిపోయాడు...బంధువులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారణ చేశారు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఉపాధి హామీ పథకం పనుల వద్ద కనీస సౌకర్యాలు లేక కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని కూలీలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



# సార్వత్రిక సమ్మెతో సత్తా చాటుదాం

### కార్మిక చట్టాల రద్దుతో వెట్టిచాకిరి.. మద్దతు ధరపై మాట తప్పిన కేంద్రం




**కారేపల్లి, మహా:** గ్రామీణ బంద్‌తో కార్మిక,కర్షక సత్తాచాటుదాం అని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బుధవారం కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయం భాగం రామనర్సయ్య భవన్‌లో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్రలు మాట్లాడుతూ ప్రధాని మోడీ తన కార్పొరేట్ మిత్రుల కోసం ప్రజలకు రాజ్యాంగం అందించిన హక్కులను కాలరాసే పక్రియకు బరితెగించారని విమర్శించారు. వందేళ్ల పోరాటాల తో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చారని, దీంతో కార్మికులతో జీతభత్యాలు లేకుండా వెట్టి చాకిరి చేయించుకోవటానికి పెట్టుబడిదారులకు హక్కు కల్పించారన్నారు. రైతులను వ్యవసాయానికి దూరం చేసే నల్లచట్టాలు రైతు పోరాటాలతో రద్దు చేసినా వాటిని పరోక్షంగా అమలు చేయటానికి పూనుకున్నారన్నారు. రైతు పంటకు కనీస మద్దతు ధర ఇస్తామని పార్లమెంట్‌లో చట్టం చేయకుండా మాట ఇచ్చిన మోడీ మాట తప్పారన్నారు. ఆశా, మధ్యాహ్నభోజనం, అంగన్‌వాడీ లను స్కీమ్ వర్కర్ల పేరుతో వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. దేశానికి మూలస్తంభాల్కెన నిర్మాణ, హమాలీ, ఇతర అసంఘటితకార్మికులకు జీవన భరోసా కల్పించకుండా పాలకులు విఫలమవుతున్నారన్నారు. కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడావల్సిన తరుణం వచ్చిందని దానిలో భాగంగా ఈనెల 20వ తేదిన నిర్వహించే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టీయూసీ నాయకులు తలారి చంద్ర ప్రకాష్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు, తలారి దేవ ప్రకాష్, వ్యకాస మండల అధ్యక్షులు యనమనగండ్ల రవిబాబు, ఏఐటీయూసీ నాయకులు బోళ్ళ రామస్వామి, టీయుసీఐ నాయకులు దారావత్ సక్రు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.నాగమణి, ఆశా వర్కర్ సీనియర్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ, బిల్డింగ్ వర్కర్ అధ్యక్షులు కేలోత్ రవి, జీపీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎస్‌కె. హుస్సేన్,బోళ్ల కొమరయ్య, పాలిక తిరపయ్య, రైతు కూలి సంఘం నాయకులు సత్తిరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి కే ఉమావతి, పూనేం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ



**బోనకల్,మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం ముష్టికుంట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్‌ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

# పింఛన్, రేషన్ కార్డులు ఇవ్వకపోతే ఆందోళన చేపడుతాం




**ఖమ్మం సిటీ , మహా:** సంపద పెంచి పేదలకు పంచుతామని చెబుతున్న ప్రభుత్వం ముందుగా సంక్షేమ పథకాలను పేదలందరికీ వర్తింపజేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల -అమలులో రాజకీయ వివక్ష తగదని ఆయన హితవు పలికారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలు -పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం కార్పోరేషన్ కార్యాలయాన్ని -ముట్టడించారు. అంతకు ముందు ప్రదర్శన నిర్వహించారు. కార్పోరేషన్ కార్యాలయంలో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు సిపిఐ కార్యకర్తలకు నడుమ తోపులాట జరిగింది. గేట్లు ఎక్కి లోపలకు వెళ్లేందుకు -ప్రయత్నించిన సిపిఐ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో సిపిఐ కార్యకర్తలు కార్యాలయం ముందు -బైఠాయించారు. ఆందోళనకారులను ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ -వైఫల్యం కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ప్రజలు గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన చేయాల్సిన -అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించడం ఏ -మేరకు సమాంజసమని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో అనేక ఏళు ్లగా రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. పదేళ్లుగా పింఛన్కు, కొత్త రేషన్ కార్డులకు ప్రజలు -నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందించాలని సురేష్ డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ వేగం పుంజుకుందని వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా ప్రజలు జీవనాధారం కోసం పట్టణాలకు వచ్చారని దీనితో మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉందన్నారు. ఖమ్మం కార్పోరేషన్కు -సంబంధించి విలీన గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి నోచుకోవడం లేదని పలు సమస్యలు అపరిష్కృతంగా -ఉన్నాయని సురేష్ తెలిపారు. అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ -ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గతంలో పలు మార్లు వినతి పత్రాలు సమర్పించామని అయిన ఫలితం లేకపోవడంతో కార్యాలయ ముట్టడికి నగర సమితి ఆధ్వర్యంలో పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. నగరంలో నివసిస్తున్న పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలును వివక్షకు తావులేనివిధంగా పేదలకు అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. “పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ, పట్టణ పేదల నుంచి ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులకు ఇంత వరకు -మోక్షం కలుగలేదని సురేష్ ఆరోపించారు. దరఖాస్తులను సరైన రీతిలో గుర్తించక మరోసారి దరఖాస్తులు కోరారని అయిన పేదలకు ఫలితం దక్కలేదన్నారు. అద్దెలు భారంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో -నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సురేష్ తెలిపారు. వితంతువు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోని పక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని -ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు. మేకల శ్రీనివాసరావు, నగర సహాయ కార్యదర్శులు పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బండి సత్యం ది లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, వరదా నర్సింహారావు ,కృష్ణమూర్తి, యాకూబ్, నానబాల రామకృష్ణ, శ్రావణ్, బోడా వీరన్న, చానా, జాకీర్, జ్వాలా నర్సింహారావు,

# మే 20 సమ్మెను జయప్రదం చేయండి

- లేబర్ కోడ్ బిల్లులు వెనక్కు తీసుకునే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తాం
- భూక్య రమేష్ హెచ్చరిక సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు
- పలు సంస్థల యజమానులకి సమ్మె నోటీసుల అందజేసిన నాయకులు
- కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం
- వివిధ కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 14 (మహా):** ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పిలుపునిచ్చారు. కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్,పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు సంస్థల యజమానులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు.దేశం లో పెరుగుతున్న అసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి,బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు.2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు.ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని, మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతికరణ కి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు,ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు.ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు.రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు, ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు.సామాజిక భద్రత అన్నా పిఎఫ్ ఇఎస్ఐ ,గ్రాట్యూటి చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని,ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు.లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి,కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని,సమ్మె లకి ప్రేరేపించినా,సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలో శిక్షలు ఉంటాయని పొందుపరచారన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు.ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామకృష్ణ రాధాకృష్ణ శ్రీను రవి రాంబాబు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరంపై సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

**నెలకొండపల్లి, మే 14 మహా:** ఈనెల 18వ తేదీన ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత మెగా వైద్య శిబిరంపై బుధవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలకే పరిమితం కాకుండా గత 29 నెలలుగా ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల పట్ల ప్రజల నుండి విశేషాలు లభిస్తుందన్నారు. స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం కేంద్రంగా నెల నెల వైద్య శిబిరం, యువతి యువకులకు కంప్యూటర్ శిక్షణ, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ, దివ్యాంగులకు వ్యాపార వాణిజ్య రంగాలలో నైపుణ్య శిక్షణ వంటి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామన్నారు. నేటి ఆధునిక సమాజంలో వైద్యం అత్యంత ఖరీదైన నేపథ్యంలో పేదలు కార్పొరేట్ వైద్యం పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కార్యక్రమాల అనుభవాలను క్రోడీకరించి వైద్య సేవల పట్ల ప్రజలు పేదల నుంచి వస్తున్న స్పందన ఆధారంగా ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు సంకల్పించామన్నారు. నేలకొండపల్లి పట్టణంలో పార్టీ శ్రేణులు మూడు దళాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇతర సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మందడి కోదండ రామారావు, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి



అశోక్, ఎడ్ల తిరుపారావ్, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, కూరపాటి ప్రసాద్, దుగ్గి నరసింహారావు, శీలం అప్పారావు, రాసాల నవీన్, బొడ్డు మధు, పొన్నం శివరాజు, ఏలూరి రామారావు, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, మీగడ లింగరాజు, దండా సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో చిరుత కలకలం

## అవాస్తవమని అటవీ శాఖ స్పష్టం



**అశ్వారావుపేట, మే 14, మహా:** అశ్వారావుపేట మండలంలో చిరుత సంచారం హడావుడి సృష్టించింది. బుధవారం ఉదయం పేట మాలపల్లి సమీపంలోని ఓ కొబ్బరి తోటలో చిరుత కనిపించిందనే వార్త వైరల్ కావడంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ రేంజర్ మురళి ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. చిరుత సంచరించినట్టు చెప్పిన ప్రాంతంలో జాగ్రత్తగా గాలించారు. కానీ ఎక్కడా పాదముద్రలు, ఇతర ఆనవాళ్లు కనిపించలేదు. పరిశీలన అనంతరం, చిరుత సంచారం అనేది పూర్తిగా అవాస్తవం. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు అని అటవీ శాఖ అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. పొలంలో కనిపించినది చిరుత కాదని, హైనా అయ్యి ఉండవచ్చని స్థానికులు అనుమానించారు. ప్రజలు అనవసర భయాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద జంతువులు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.





# మహిళలకు సొంత అస్తిత్వం సాధ్యం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం రూరల్, మహా:** ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళలకు సొంత అస్తిత్వం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో 10 జిల్లాలలో అమలు అవుతున్న డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టు ను సుగమ్య భారత్ మార్గదర్శకాల్లో భాగంగా ఖమ్మం ను పైలట్ జిల్లా గా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా బుధవారం తరుణిహట్ లో నిర్వహిస్తున్న ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన వారితో కలెక్టర్ సమావేశమయ్యారు. వివిధ రకాల వ్యాపార శిక్షణలో నేర్చుకొన్న విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఎస్.జి.హెచ్. మహిళలు, మోడల్ సిజిఎస్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత కల్పించి యూనిట్లు మంజూరు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేటికీ మన సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు అందడం లేదని, అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నప్పటికీ కొంత వివక్ష ఉందని వీటిని నిర్మూలించేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. మానవ సంబంధాలతో పాటు మహిళలకు సొంత అస్తిత్వం ఉండటం చాలా కీలకమని అన్నారు. మన బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే మనకు సొంతంగా అస్తిత్వం ఉంటుందని, మహిళలు ఆర్థికంగా ఇతరులపై ఆధారపడకుండా ఉండేందుకు స్వయం ఉపాధి యూనిట్ స్థాపనకు ఇందిరా మహిళా శక్తి, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల క్రింద ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మారుతున్న ప్రపంచం అనుగుణంగా మనమూ మారాలని, ఉద్యోగాల కోసం వేచి చూడకుండా మనమే 10 మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలకు అర్హులైన వారు మండల స్థాయిలోనే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేశామని, మండల స్థాయిలో తహసిల్దార్ ప్రజావాణి జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలు అందించే దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిశీలించి వాటిని తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను రూపొందిస్తాయని, అర్హులైన వారు వాటిని వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ గొప్ప స్థాయికి ఎదగాలని, ఎదిగిన తర్వాత మన చుట్టూ ఉన్న 10 మంది ఎదిగేందుకు మన వంతు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. మనలో ఉన్న సామర్థ్యాన్ని నమ్ముకోవాలని, ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని దాటుకొని ఎలా నిలబడాలో ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ వికాసం పథకం క్రింద అందరికీ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను షీ రాక్స్ పేరిట ప్రతి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముందుగా దివ్యాంగ మహిళలచే జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా కామన్ సర్వీస్ సెంటర్ వద్ద శిక్షణ తీసుకున్న మహిళలకు కూడా కేటాయిస్తామని అన్నారు. అధికారులపై నమ్మకంతో ప్రజలు కార్యాలయాలకు వచ్చేలా సానుకూల దృక్పథ్యంతో జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. అనంతరం తరుణీహట్ ఆవరణలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆదనపు డిఆర్డీవో నూరోద్దీన్, ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ సి. చంద్రశేఖర్, బేతోజు హరికృష్ణ కుమార్, ఫయాజ్, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
15-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# రాజీవ్ యువ వికాసంలో ఉద్యమ కారులకు జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

## డిప్యూటీ సిఎం భట్టీవిక్రమార్కకు సిపిఐ వినతి

**బోనకల్, మహా:** రాజీవ్ యువ వికాస పథకంల తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టుకు ప్రాధాన్యత కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క మల్లును కోరారు. బుధవారం మండలంలోని కలకోట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భట్టీ విక్రమార్క మల్లు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున్న ఉద్యమించి తన సమయాన్ని, జీవితాన్ని ధారపోశారని, నేడు ఆ విద్యార్థులు, యువకులు ఉపాధి లేక అనేక కష్టాలు పడుతూ జీవితంలో వాణించలేని పరిస్థితి నెలకొనదని భట్టీకి ఈ సందర్భంగా ఆయన తెలపారు. వీరితో పాటు తెలంగాణ కోసం పోరాడిన నాయకులు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. కలం కార్మికుల్లాగా రోజువారి జీతం లేకుండా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, ప్రజల సమస్యలను వెలికితీస్తూ, జర్నలిస్టు వృత్తిని ప్రాధాన్యత తీసుకొని రాజీవ్ యువ వికాసంలో అర్హులుగా గుర్తించాలని భట్టినీ కోరినట్లు ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మత్స్యశాఖ సోసైటీ ఛైర్మన్ బలుగూరి అచ్చయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, యంగల యేలేషు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.